# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
6 ఆగస్టు 2024

తెలంగాణ ప్రాంతీయం




## ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి: ఎమ్మెల్యే

**- రైతు నెత్తిన అప్పు పెట్టిన కేసీఆర్**
**- ఆగష్టు 15న వైరాలో రైతు పండుగ**
**- పట్టాలేని రైతుల సమస్య సీఎం దృష్టికి తీసుకెళ్తా**
**- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**

**కారేపల్లి, ఆగస్టు 05 (నినాదం న్యూస్):**
కేసీఆర్ పదేండ్ల కాలంలో విడతల వారి రుణమాఫీ అంటూ రైతు నెత్తిన మోయలేని అప్పు పెట్టారని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. సోమవారం కారేపల్లిలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో రుణమాఫీ అయిన రైతులకు తిరిగి రుణాలు చెల్లింపు చెక్‌లను అందజేశారు. ఈ సంధర్భంగా కారేపల్లి సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలందరు సుఖశాంతులతో ఉండేలా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అగష్టు 15న వైరాలో రైతు పండుగ జరగబోతుందన్నారు. రెండు లక్షల రుణమాఫీని సీఎం రేవంత్‌రెడ్డి వైరాలో లాంఛనంగా ప్రారంభించనున్నారని తెలిపారు. భూమి పట్టా లేని రైతులకు రుణమాఫీ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకవచ్చి న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. సీతారామప్రాజెక్టు ద్వారా వైరా నియోజవర్గం లో సాగు సమస్యకు శాశ్వత పరిష్కారం రానుందన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యేను సోసైటీ పాలకవర్గం సన్మానించింది. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సంపత్ కుమార్,సీఐ తిరుపతి రెడ్డి, ఎస్ఐ రాజారాం, సోసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, పాలక వర్గ సభ్యులు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, మర్సకట్ల రోషయ్య, కొత్తూరి రామారావు, దేగల ఉపేందర్, మధ్యాహ్నపు శ్రీనివాసు, ఎల్లంకి పాప, సొసైటీ సీఈవో బోల్లు హనుమంతరావు, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్, దారావత్ వినోద్, గుగులోత్ భీముడు, కడియాల సుధాకర్, వాంకుడోత్ గోపాల్ నాయక్,సొసైటీ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పోలీసులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

# బాధ్యులను వెంటనే అరెస్ట్ చేయాలి

**- బాధితురాలికి 25 లక్షల నష్టపరిహారం అందించాలి**
**- భర్తకు ఉపాధి కల్పించాలి**
**- చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కో కన్వీనర్ శ్రీదేవి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 5 (నినాదం న్యూస్) :**
దళిత మహిళపై విచక్షణ రహితంగా దాడి చేసిన షాద్ నగర్ పోలీసులపై హత్యాయత్నం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీతో పాటు చైల్డ్ అబ్యూస్ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కో కన్వీనర్ శ్రీదేవి డిమాండ్ చేశారు.



దొంగతనం నేపంతో షాద్ నగర్ డిఐపి రాంరెడ్డి, మరో నలుగురు కానిస్టేబుల్స్ కొట్టిన దెబ్బలకు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న బాధితురాలు సునీతను సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అంబేద్కర్ ప్రజా సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పెద్దేటి జ్యోతి తో కలిసి ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దొంగతనం చేసిందనే నెపంతో ఆమెను, ఆమె భర్త భీమయ్య, కుమారుడిని 30వ తేదీ పోలీసు స్టేషన్‌కు రప్పించి విచక్షణ రహితంగా కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. దొంగతనం చేయలేదని వదిలి పెట్టాలని వేడుకున్నప్పటికీ లోదుస్తులు బయట నుండి తెప్పించి భార్య ముందే భర్తకు తొడిగించి భర్తను కొట్టడంతో పాటు, మహిళ అని చూడకుండా అవే దుస్తులు తిరిగి ఆమెకు తొడిగించి కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కర్రలను రెండు కాళ్లపై పెట్టి కానిస్టేబుల్స్ వాటిపై నిల్చుని, బూటు కాలితో రొమ్ములపై తన్నారని బాధితురాలు తెలిపినట్లు పేర్కొన్నారు. వికలాంగురాలైన సునీత ఈ దాడిలో అయిన గాయాల వల్ల రెండు కాళ్లు పనిచేయడం లేదని తెలిపారు. ఇది అత్యంత హేయమైన చర్యగా ఆమె అభివర్ణించారు.

కేవలం డిఐపిని కమిషనర్ కార్యాలయానికి అటాచ్ చేసి చేతులు దులుపుకోవడం సమంజసం కాదన్నారు. ఈ హింసలో పాల్గొన్న డిఐపి రామ్ రెడ్డి తో పాటు నలుగురు కానిస్టేబుల్ లపై వెంటనే చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు సరిగా లేవని మెరుగైన చికిత్స కోసం ఆమెను వెంటనే నిమ్స్ ఆసుపత్రికి తరలించాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి 25 లక్షల నష్టపరిహారం అందించాలని, పక్కా ఇల్లు మంజూరు చేయాలని, భర్తకు ఉపాధి కల్పించి పిల్లలిద్దరికీ ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు. దళితులు ఆదివాసుల మీద జరుగుతున్నటువంటి దాడులను, మహిళల మీద జరుగుతున్న అత్యంత వాసవిక దాడులు, అత్యాచారాలు, హత్యలు, హింస అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైతన్య మహిళా సంఘం షాద్ నగర్ కమిటీ సభ్యులు కళమ్మ, కవితా రాణి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత కోసం కృషి చేయాలి

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

**అల్వాల్, ఆగస్టు, 5 (నినాదం న్యూస్)**
పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. సోమవారం మచ్చ బొల్లారం జనప్రియ దగ్గర స్వచ్ఛ దినం పచ్చదనము కార్యక్రమంలో పాల్గొన్న మైనంపల్లి హనుమంతరావు పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ఉంటేనే ఎలాంటి వ్యాధులు రావన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ మాట్లాడుతూ స్వచ్ఛత తో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డెంగ్యూ విష జ్వరాలు నుండి మనలను మనం కాపాడుకోవాల న్నారు. డిసి శ్రీనివాస్ రెడ్డి, బొబ్బిలి సురేందర్ రెడ్డి ,శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీకాంత రెడ్డి జ్యోతి, నీత గ్లోరీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిషేధిత పొగాకు ఉత్పత్తులు అమ్మితే కఠిన చర్యలు

**బెల్లంపల్లి సిఐలు దేవయ్య,అఫ్జలుద్దీన్**



**బెల్లంపల్లి ఆగస్టు 5 (నినాదం న్యూస్)**
ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థాలు,గంజాయి,పొగాకు ఉత్పత్తులు అమ్మితే చర్యలు తీసుకుంటామని వన్ టౌన్,రూరల్ సిఐ దేవయ్య,అఫ్జలుద్దిన్ ు హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని పలు దుకాణాలలో,అదేవిధంగా తాల్లగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలో గల పలు గ్రామాల్లోని దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు చేశారు. మత్తు పదార్థాలు గంజాయి,పొగాకు ఉత్పత్తులైన అంబార్,గుట్కాల వంటి నిషేధిత వస్తువులు విద్యార్థులు చదువుకునే పాఠశాలలు, కళాశాలలకు 100మీటర్ల సమీపంలో దుకాణం యజమానులు ఎవరైనా అమ్మితే కఠిన చర్యలు తప్పవని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్,మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్‌ల ఆదేశాల మేరకు ఎసిపి ఎ రవికుమార్ నేతృత్వంలో ఈ తనిఖీలు నిర్వహిం చినట్లు తెలిపారు. పాఠశాలలు,కళాశాలకు వంద మీటర్ల దూరంలో దుకాణాల యజమానులు ఎట్టి పరిస్థితుల్లో మత్తు పదార్థాలైన గంజాయి నిషేధిత అంబార్,గుట్కా వంటి వస్తువులను అమ్మరాదని సూచించారు. అలా ఎక్కడైనా నిషేధిత మత్తుపదార్థాలు పొగాకు ఉత్పత్తులు అమ్ముతున్నట్లు



సమాచారం తెలిస్తే100కు డయల్ చేయాలని,అదేవిధంగా సమీప పోలీస్ స్టేషన్‌లకు సమాచారం అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సమాచారం అందిన వెంటనే తమ సిబ్బంది వచ్చి అలాంటి దుకాణాల యజమానులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా తాండూరు, మందమర్రి,నెన్నెల పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని పలు కిరాణా దుకాణాల తో పాటు అన్ని దుకాణాలను ఎస్ఐలు సిహెచ్ కిరణ్, రాజశేఖర్, ప్రసాద్ లు తమ సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు దుకాణాల యజమానులతో మాట్లాడారు. పాఠశాలలు,కళాశాలలకు వంద మీటర్ల పరిధిలో ఎవరైనా గుట్కాలు ,అంబార్ లు,గంజాయి వంటి మత్తు పదార్థాలు అమ్మినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## సుప్రీంకోర్టు తీర్పు పునర్ సమీక్షించాలి

**- రాజ్యంగాన్ని మార్చేందుకు బిజెపి పార్టీ కుట్ర**

**- ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వివిధ పార్టీల డ్రామాలు**

**- మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కంపేట ఆంజనేయులు**



**చేవెళ్ల ఆగస్టు 05(నినాదం న్యూస్):**
దేశంలో రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తూ అందులో భాగంగానే ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిందని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కంపేట ఆంజనేయులు అన్నారు. అలాగే ఇలాంటి తీర్పు రావడం పట్ల తమకు తీవ్రమైన అభ్యంతరాలు ఉన్నాయని అన్నారు. ఎందుకంటే బిజెపి పార్టీ అగ్ర నాయకులందరూ కలిసి వర్గీకరణ అంశంపై ఒక పెద్ద డ్రామా చేస్తూ ఈ తీర్పు రావడానికి పరోక్షంగా చాలా ప్రయత్నాలు చేస్తూ మాలలను అణగదొక్కాలని చూస్తున్నారని అన్నారు. అలాగే రాష్ట్రంలో ఉన్నటువంటి వివిధ రాజకీయ పార్టీలు కూడా దళితుల మధ్య చిచ్చు పెట్టి తమ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాయని అన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కూడా సుప్రీంకోర్టులో తీర్పును పూర్తిగా వెలువరించక ముందే తాము అసెంబ్లీలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటగా వర్గీకరణ చేస్తామని హామీ ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై ఎలాంటి అవగాహన లేకుండా హడావిడిగా తామేదో చేస్తామని అసెంబ్లీలో మాట్లాడడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పును సవాల్ చేస్తూ అదే సుప్రీం కోర్టులో 9 మంది జడ్జీలతో కూడిన ధర్మాసనంలో మరో పిటిషన్ వేస్తున్నట్లు వెల్లడించారు. దీంతో ఎస్సీ వర్గీకరణ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉంటుందని అందువల్ల రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణ చేయడానికి వీలు లేదన్నారు.

## స్థలాలు ఆక్రమించిన వారే వివాదాలు సుష్టిస్తున్నారు

**అల్వాల్, ఆగస్టు5 (నినాదం న్యూస్)**
టెంపుల్ అల్వాల్‌లోని స్థలాలపై కొందరు ఉద్దేశపూర్వకంగా వివాదాలు సుష్టిస్తున్నారని తెలంగాణ సిటిజన్ ఫోరం ఉపాధ్యక్షుడు నర్సింగ్ రావు అన్నారు. సోమవారం బాలాజీ ఆలయం సమీపంలోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అల్వాల్ ఒకప్పుడు జాగిరి గ్రామం సుమారు 4 వేలు పైగా జాకర్ స్థలాలు ఉండేవి ఇలాంటి పరిస్థితుల్లో ఒకరిద్దరూ లక్ష్యంగా చేసుకొని కొంతమంది వివాదాలు సృష్టిస్తున్నారు. వారే గతంలో ఖానాజీ కూడా నుండి మచ్చ బొల్లారం వరకు ఉన్న జాగీరు స్థలాలను అన్య కాంతులు చేశారు. ఆలయాలో పూజలు నిర్వహించి చట్టబద్ధంగా స్థలాలను పొందిన వారిపై ఇబ్బందులు చేస్తున్నారు. ఇకపై వారిపై పోరాటం చేస్తామన్నారు. ఇట్టి విషయం లో దేవాదాయ శాఖ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

## హరితహారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి**



**అల్వాల్, ఆగస్టు5 (నినాదం న్యూస్)**
హరితహారం కోసము ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కార్పోరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనము - పచ్చదనము కార్యక్రమం డిసి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మచ్చ బొల్లారం అల్వాల్ కొత్తచెరువు వద్ద హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏం హెచ్ ఓ మంజుల పాల్గొని మొక్కలు నాటారు. జ్యోతి యాదవ్, నీత గ్లోరీ మల్లేష్ గౌడ్, శరణ్యగిరి, హనుమంతు పాశుధ్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా విజయరామ్ రెడ్డి,శ్వేతా దంపతుల కుమారుడి జన్మదిన వేడుకలు





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 5 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు విజయరామరెడ్డి శ్వేతా దంపతుల కుమారుడి జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, పెద్దల శుభాశీస్సులు మధ్య అత్యంత ఘనంగా నిర్వహించారు. గాజుల రామారం డివిజన్ సత్య గౌరీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన చిరంజీవి సిద్విక్ రెడ్డి జన్మదిన వేడుకలకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంబీపూర్ రాజుతో పాటు పలువురు పార్టీ ముఖ్య నేతలు హాజరై చిరంజీవి సిద్విక్ రెడ్డికి శుభాశీస్సులు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

విజయ్ రామ్ రెడ్డి కుమారుడి జన్మదిన వేడుకలకు వందలాదిగా ఆత్మీయులు, అభిమానులు, స్నేహితులు, కుటుంబ సభ్యులతో పాటు కార్పొరేటర్లు ఆయా డివిజన్ లో పార్టీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు. రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నేటి నుండి 9వ తారీకు వరకు మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, ఎంపీడీవో సుజాత, స్పెషల్ ఇంచార్జ్ రాజేశ్వరి, సెక్రటరీ రాఘవేందర్, ప్రధానోపాధ్యాయులు జంగయ్య, భీమ్, సువర్ణ, స్థానిక యువజన విభాగం నాయకులు క్యామ రాజేష్, భానుకిరణ్, పాండు, రాజేందర్, నరేష్, శ్రీనివాసు, రమేష్, శేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థినులకు అస్వస్థత

**- వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు**



**భీమదేవరపల్లి ఆగస్టు 05 (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర బాలికల గురుకుల విద్యాలయంలో విషపురుగు కరిచి ఇద్దరు విద్యార్థినులు అస్వస్థతకు గురికాగా వరంగల్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొంచుతున్నారు. సోమవారం గురుకుల ఇంచార్జీ ప్రిన్సిపాల్ అఫ్రిన్ సుల్తారా తెలిపిన వివరాల మేరకు ఆదివారం సాయంత్రం పురుగు కరిచిందని విద్యార్థునులు చెప్పగా నర్సింగ్ ఆఫీసర్ ప్రధమ చికిత్స చేసారు. రాత్రి సుమారు 9గంటలకు దురదతో పాటు మంట ఉండని మరోసాలి చెప్పడంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లారు. వంగర గ్రామానికి చెందిన శరణ్య, రంగయ్యపల్లి గ్రామానికి చెందిన మౌనిక తల్లిదండ్రూ"కు సమాచారం అందించడంతో ఆసుపత్రికి చేరుకున్న వారికి విద్యార్థులను అప్పగించారు. వైద్య సిబ్బంది సూచన మేరకు తల్లితండ్రులు విద్యార్థినులను అక్కడ నుండి వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఎంజీఎం ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. గురుకులం ఆవరణంలో గడ్డి చెత్త చేదారం లేకుండా చేయదంతో, రాత్రి వేళల్లో వెలుతురు కోసం లైట్లు బిగించినట్లు తెలిపారు. విద్యార్థులకు ఇబ్బంచులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వివరించారు.

## ప్రజా పాలనలో పార్కు స్థలాల కబ్జాలపై ఫిర్యాదుల వెల్లువ

**అల్వాల్, జూలై 5 (నినాదం న్యూస్)**
ప్రతి సోమవారం ప్రజా పాలనలో భాగంగా అల్వాల్ పట్టణ ప్రజలు వివిధ సమస్యలపై ఫిర్యాదులు చేశారు. ఎక్కువగా పార్కు స్థలాల కబ్జాలపై డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి శ్రీ సాయి సూర్య ఎంక్లేవ్ మచ్చ బొల్లారం కాలనీ వారు కాలనీలో పార్కు కు కేటాయించిన స్థలమును అన్యాక్రాంతం కాకుండా చూడాలని దళారుల నుండి స్థలమును కాపాడాలని ప్రజాపాలనలో కాలినివాసులు ఫిర్యాదు అందజేశారు. అంతర్గత రోడ్లు వేయకుండా కాలయాపన చేస్తున్నారని, శ్రీ సాయి సూర్య కాలనీవాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నర్సింగరావు ,రాజిరెడ్డి, సుబ్బారావు, రాజేందర్ రావు కాలనీవాసులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**భీమదేవరపల్లి ఆగస్టు 05 (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు పాత సినిమా హల్ వద్ద సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు.

స్థానికులు తెలిపిన వివరాల మేరకు రెండు బైకులు ఢీకొనగా ములుకనూరు గ్రామానికి చెందిన గోదెల తిరుపతికి తలకు గాయం కాగా నకీర్త రాజయ్య తల, కాలుకు తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అక్కడకు చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది ప్రధమ చికిత్స అందించిన ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. కొత్తకొండ ములుకనూరు ప్రధాన రహదారిపై సోమవారం జరిగిన ప్రమాదంతో వరుసగా మూడోవది.





# బోనాల ఉత్సవాల్లో మేయర్ శాంతి కోటేశ



**కాప్రా /జవహర్ నగర్ ఆగస్టు 5 : నినాదం న్యూస్,**
జై శ్రీరామ్ నగర్ కాలనీలోని కనకదుర్గ, రేణుక ఎల్లమ్మ, నల్ల పోచమ్మ దేవాలయాల్లో బోనాల ఉత్సవాలను కాలనీ ప్రెసిడెంట్ దేవాలయ నిర్మాణ దాత ఒంటెద్దు వెంకటేష్ వంశరాజ్ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ ముఖ్య అథితులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుడు ఒంటెద్దు లింగస్వామి, ఒగ్గు బృందం బొడుప్పల్ శ్రీను యాదవ్, గిరి, లడ్డుల పర్యవేక్షణలో కాలని మహిలలు పెద్దయెత్తున బోనమెత్తుకుని కదిలి రాగా కన్నులపండుగగా ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ దాత వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ కాలనీలో 2004 నుండి అమ్మవారికి బోనాల ఉత్సవాలను ఎంతో భక్తశ్రద్ధలతో నిర్వహిస్తున్నా మన్నారు. 2012 లో ఆలయాన్ని నిమించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు కుతాడి సాయికుమార్, ప్రేమల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్లేపల్లి సదానందం, బల్లి శ్రీనివాస్, నీలం వెంకన్న, తుపాకి యాదగిరి, కనకయ్య, ఆకుల ప్రభాకర్, కాలనీ మాజీ అధ్యక్షులు ఉప్పుతల వెంకటేశ్వర్లు, ముఖ్య సలహాదారులు మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, యాకచారి, కాలనీవాసులు ఏ వెంకటేష్, యు వెంకటేష్ చారి, రామచంద్ర చారి, ఆడమ్ మల్లేష్ రాజ్, రోహిత్ శెట్టి, అంకారావు, రామచంద్ర చారి, సర్వే చారి, మల్లికార్జున్, సోను బాయ్, గంగారాజు తోపాటు పెద్దయెత్తున ప్రజలు పాల్గొన్నారు.

# పచ్చదనం అభివృద్ధితో జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి

## - మేయర్ కులను నీలా గోపాల్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 5 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం అభివృద్ధి చేయడంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కులను నీలా గోపాల్ రెడ్డి తెలిపారు. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా కమిషనర్ రామకృష్ణారావు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రగతి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో కలిసి హాజరై మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ప్రకృతి సమతుల్యతకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. మొక్కలు నాటడం వల్ల సమాజానికి చాలా ఉపయోగమని,విద్యార్థులు విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు.మొక్కలు నాటడం వల్ల మన పరిసరాలు పచ్చధనంతో నిండి ఉంటాయని పరిసరాల పరిశుభ్రత పరిరక్షణ కోసం మనమందరం కృషి చేయాలని,మన చుట్టు ప్రక్కన పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకొని స్వచ్ఛ ధనంతో ఉంచుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో కలిసి పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, ప్లాస్టిక్ వాడకం తగ్గిద్దాం అనే నినాదాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయలక్ష్మి సుబ్బారావు,చిట్ల దివాకర్,వెంకట రామయ్య,శ్రీ రాములు,సురేష్ రెడ్డి,ఆవుల పావని జగన్ యాదవ్,గాజుల సుజాత,గంగెయ్యేల శ్రీనివాస్ యాదవ్,మెన్డెం సుజాత, లక్ష్మీ కుమారి,కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్,సీనియర్ నాయకులు,మహిళా నాయకులు,సీడీఎంఏ ప్రత్యేక అధికారి,హరిత హారం విభాగం, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది ,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి లేకపోయినా ప్రజల్లో ఉంటూ ప్రజాసేవకు అంకితం అవుతాం

**- పదవి విరమణ చేస్తున్న ఎంపీపీ, జెడ్పిటిసి ఎంపిటిసి లకు ఘన సత్కారం**

**ఆళ్లపల్లి ఆగస్టు 5 నినాదం న్యూస్**
పదవి లేకపోయినా ప్రజల్లో ఉంటూ ప్రజాసేవకు అంకితం అవుతామని ఎంపీపీ మంజుభార్గవి, జడ్పిటిసి హనుమంతు అన్నారు. సోమవారం ఈనెల 6తో మండల పరిషత్ పాలకవర్గం పదవీకాలం పూర్తవుతున్న సందర్భంగా మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సభాధ్యక్షులు ఎంపీడీవో ధీరావత్ శ్రీను అధ్యక్షతన ఐదేళ్ల పదవి కాలం పూర్తి చేసుకున్న ఎంపీపీ కొంద్రు మంజుభార్గవి, జడ్పిటిసి కొమరం హనుమంతు, వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య, కో ఆప్షన్ సభ్యులు రహీం, ఎంపీటీసీ కల్తీ సత్యవతి, యుడిసి తోటకూరి వెంకటేశ్వరరావు బదిలీలపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శులను మండల ప్రజాపరిషత్ అధికారులు, వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు మీడియా మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీను మాట్లాడుతూ... అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో మండల అభివృద్ధికి ఎంపీపీ, జడ్పిటిసి పలువురు ఎంపీటీసీల సహాయ సహకారాలు ఎంతో ఉన్నాయని వారు కొనియాడారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో రాజకీయ పార్టీలకతీతంగా మండలంలోని ప్రజా సమస్యలు పరిష్కరించడంలో మండల అభివృద్ధి కొరకు మీరు పాటుపడినందుకు, కరోనా కష్టకాలంలో ప్రజలకు మనోధైర్యం కల్పిస్తూ నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం, పోడు భూముల్లో ట్రెంచులు కందకాలు తీయడంలో మీరు చేసిన సేవలు అమోఘమని కొనియాడారు.



పదవిలో ఉన్నా, లేకపోయినా ప్రజాసేవలో పాల్గొని ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని, ప్రజాక్షేత్రంలో మంచి పేరును సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ చంద్రశేఖర్, ఎంపీఓ బత్తిన శ్రీనివాసరావు, మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ వైద్యులు రేవంత్,ఏపీఎం రామ్ కుమారు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పడిగ సమ్మయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారావు, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, సిపిఐ మాజీ ఎంపీటీసీ కొమరం హనుమంతరావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వెంకటేశ్వర్లు, రెండో వార్డు సభ్యులు మహమ్మద్ ఖయ్యూం, ప్రచార కార్యదర్శి ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి

## - కారేపల్లి ప్రజావాణిలో తాహసిల్దార్ సంపత్ కుమార్



**కారేపల్లి, ఆగస్టు 05 (నినాదం న్యూస్):**
ప్రజల సమస్యలు పరిష్కరించడానికె ప్రజావాణి కార్యక్రమం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తాహసిల్దార్ సంపత్ కుమార్ అన్నారు. కారేపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం కలెక్టర్ ఆదేశానుసారం ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని 41 పంచాయతీల నుండి వివిధ రకాల సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చేందుకు ప్రజలు వచ్చారు. భూముల సమస్యలు, పారిశుద్ధ సమస్యలు, కరెంటు సమస్యలు ఇతరత్రా వాటిపై తాహసిల్దార్ కు వినతి పత్రాలు ఇచ్చారు. కేటగిరీల వారీగా వచ్చిన సమస్యలపై ఆయా శాఖల అధికారులకు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని తాహసిల్దార్ ఆదేశించారు. ప్రతి సోమవారం కారేపల్లి లోనే ఈ ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని ప్రజలు సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా వచ్చి అందించాలని అన్నారు. ఏవో ఉమామహేశ్వర రెడ్డి, ఏఈ విజయ్ కుమార్, ఎంఈఓ జయరాజ్, ఇన్చార్జి ఎంపీడీవో రమేష్, ఆర్ఐ లు నరసింహారావు, జార్జి, వైద్యుడు సురేష్, అంగన్వాడీ సూపర్వైజర్లు రాధమ్మ తదితరులు పాల్గొన్నారు..

# స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంపై మేయర్ సమీక్ష



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 5 (నినాదం న్యూస్)**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన,కమిషనర్ రామకృష్ణారావు,ఎస్ ఈ సత్యనారాయణ,మేనేజర్ పవన్ కుమార్, కార్పొరేటర్లతో కలిసి కార్పొరేషన్ లో స్వచ్ఛధనం – పచ్చధనం కార్యక్రమ నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు ఇటువంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో కార్పొరేటర్లు విజయలక్ష్మి సుబ్బారావు,చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి,ఆవుల పావని జగన్ యాదవ్,గంగెయ్యల శ్రీనివాస్ యాదవ్, ఆయా విభాగాల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూర్యతండలో స్వచ్ఛదనం పచ్చదనం

## విద్యార్థులకు బహుమతులు అందించిన వినోద్ నాయక్

**కారేపల్లి, ఆగస్టు 05 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల పరిధిలోని సూర్యతండ గ్రామంలో సోమవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వాస్యరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు చాందవత్ వినోద్ నాయక్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లావుడ్యా సంతోష్, ఉపాధ్యాయులు, హెల్త్ డిపార్ట్మెంట్, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, విఓ లు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# పోడుసమస్యకు పరిష్కారం చూపాలి

## ప్రజాసమస్యలపై ప్రజావాణిలో సీపీఐ(ఎం) వినతి

**కారేపల్లి, ఆగస్టు 05 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో సీపీఐ(ఎం) ప్రజాసమస్యలను అధికారుల దృష్టికి తీసుకవచ్చింది. సర్వే జరిపిన గిరిజనేతరుల పోడుకు వారికి హక్కులు కల్పించాలని, ఎర్రబోడు పోడు ప్లాంటేషన్ బాధితుల సమస్యకు పరిష్కారం చూపాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర ల ఆధ్వర్యంలో వినతులను అధికారులకు అందజేశారు. కారేపల్లి పీహెచ్‌సీ ని సీహెచ్‌సీ గా మార్చి ఏజన్సీ ప్రజలకు వైద్యం అందేలా చేయాలన్నారు. కారేపల్లి పీహెచ్‌సీ కి 108 మంజూరైనా ఇంకా అందుబాటులోకి రాలేదని దానిని వెంటనే రప్పించాలని కోరారు. సింగరేణి కాలరీస్, డోలమైట్ మైన్స్ నుండి వచ్చే మినరల్ ఫండ్‌తో మండలంలోని సమస్యలు పరిష్కరించాలన్నారు. కమలాపురంలో ఆసైన్డ్‌మెంట్ పట్టా భూముల అక్రమణలు తొలగించి పట్టా పేదలకు ఇవ్వాలన్నారు. మాణిక్యారం, మొట్లగూడెం, సింగరేణి, బస్వాపురం, ఉసిరికాయలపల్లి, శాంతినగర్, గాజులతండా,



నడిమూరు లింక్ రోడ్లను బీటీలుగా మార్చాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీలు పూర్తి చేయాలని, సింగిల్ టీచర్ల పాఠశాలకు అదనపు ఉపాధ్యాయుడిని కేటాయించేలా ప్రభుత్వం చర్యలు చేట్టాలని వినతిలో తెలిపారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్ లో నిర్మాణం పూర్తి అయిన పబ్లిక్ టాయిలెట్లను వెంటనే వినియోగంలో తేవాలని దానికి కావల్సి నీటి సదుపాయాన్ని కల్పించాలని ఐద్వా మండల కార్యదర్శి కే.ఉమావతి వినతిపత్రం అందజేశారు. రైల్వే ల్కెన్‌కు రైతుల భూముల సేకరణలో రైతులకు బహిరంగ మార్కెట్‌కు మూడి%శీ%తలు పరిహారం లేదా భూమికి భూమి ఇవ్వాలని రైతు సంఘం నాయకులు ముండ్ల ఏకాంబరం వినతి పత్రం అందజేశారు.




## కేరళ వరద బాధితులను ఆదుకోండి

### ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బీ.దత్తు నాయక్

**మహేశ్వరం, ఆగస్టు 5 (నినాదం న్యూస్)**
మహేశ్వరం నియోజకవర్గంలో కేరళ వరద బాధితులకు సిపిఐ, ఏఐటియుసి రాష్ట్ర సమితి పిలుపు మేరకు విరాళాల సేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి. దత్తు నాయక్ ,సీపీఐ మండల కార్యదర్శి పల్నాటి యాదయ్య మాట్లాడుతూ కేరళలో గతం లో ఎన్నడూ లేని విధంగా ప్రకృతి బీభత్సం సృష్టించిందని వందలాదిమంది మృతి చెందారని వేలాదిమంది నిరాశ్రయులయ్యారు అన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితిలో ప్రతి ఒక్కరు స్పందించి మానవత దృక్పథంతో ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా కేరళలో జరిగిన ప్రకృతి విలయతాండవాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించి ప్రజలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు దార బ్రహ్మచారి, రాములు, చంద్రయ్య, దేవేందర్ గౌడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్భాటంగా స్వచ్ఛదనం- పచ్చదనం





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 5 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చ దనం కార్యక్రమం మొదటి రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఆర్భాటంగా ప్రారంభించారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్య అతిదులుగా డివిజన్ బాధ్యులు, మున్సిపాలిటీ కమిషనర్లు, ప్రజాప్రతినిధులతో కలిసి 125 డివిజన్ గాజులరామారంలోని దేవేందర్ నగర్ , కుత్బుల్లాపూర్131 డివిజన్, దుండిగల్ మున్సిపాలిటీ 10 వార్డ్ లోని సాయి నగర్ కాలనీ లో మొక్కలు నాటి కార్యక్రమం చేపట్టారు. అనంతరం స్థానికులకు మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కాలనీ వాసులు కలిసి మొక్కలు నాటారు.





## ఆర్నకొండ గ్రామపంచాయతీలో స్వచ్ఛదనం -పచ్చదనం




**చొప్పదండి ఆగస్టు 5 (నినాదం న్యూస్)**
ఆర్నకొండ గ్రామపంచాయతీలో నిర్వహించిన స్వచ్ఛదనం -పచ్చదనంలో భాగంగా 1 నుండి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని సోమవారం మండల ప్రత్యేక అధికారి తిరుపతిరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో స్వచ్ఛదనం -పచ్చదనం పెంపొందించి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ,అలాగే తల్లిపాలు తాగి పిల్లలు శారీరకంగా, మానసికంగా ఎదుగుదల చెందాలని, అలాంటప్పుడే వాళ్ళు చదువుల్లో మెరుగ్గా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఉండాలని ,ప్రతి ఇంటికి ఇచ్చే మొక్కలు తప్పనిసరిగా నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుధారాణి ,రమాదేవి, ఏపిఎం నర్మదా, పల్లె వెలుగు డాక్టర్ సమీనా, గ్రామపంచాయతీ కార్యదర్శి , అంగన్వాడి టీచర్లు ,ఆశాలు, స్వశక్తి మహిళలు, తల్లులు పాల్గొన్నారు.

## చిన్నారులకు తల్లిపాలు ఎంతో శ్రేయస్సు

### అంగన్వాడి టీచర్ స్వర్ణలత

**సుల్తానాబాద్, ఆగస్టు 5 (నినాదం న్యూస్):**
తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేయస్కరమని అంగన్వాడి టీచర్ స్వర్ణలత సూచించారు. సోమవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు అంగన్వాడి కేంద్రం ఒక టి,మూడో సెంటర్లో నిర్వహించారు. గర్భిణీలకు పాలు పోషక ఆహారలను పంపిణీ చేశారు. గర్భిణీ స్త్రీలు పోషకాహార నిల్వగల ఆహారం తీసుకో వాలని అలాగే పుట్టిన పిల్లలకు ముర్రుపాలు ఎంతో శ్రేయస్కరమని అన్నారు. తల్లులు విధిగా త మ చిన్నారులకు పాలు పట్టించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు స్వర్ణలతతో పాటు, మాధవి ఏఎన్ఎం జమున ఆశ వ ర్కర్లు స్వప్న,ఎల్లమ్మ తో పాటు గర్భిణీ స్త్రీలు, బాలింతలు,కిషోర బాలికలు పాల్గొన్నారు.



## ఎమ్మార్వోని కలిసిన చిన్ననాటి మిత్రులు



**చొప్పదండి ఆగస్టు 5 (నినాదం న్యూస్)**
చొప్పదండి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో, నూతన తాసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన పి నవీన్ కుమార్‌ను, (చిన్ననాటి పదవ తరగతి మిత్రులైన) మండలంలోని ఆర్నకొండ అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ తమ్మడి క కనుకరాజు, తమ్మడి రాజేందర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## గుండెపోటుతో
## మార్కెట్ డైరెక్టర్ ఎల్లాల ఆదిరెడ్డి మృతి

**చొప్పదండి ఆగస్టు 5 (నినాదం న్యూస్)**
ఆర్నకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లాల ఆదిరెడ్డి సోమవారం ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. అతని మరణంతో ఇటు గ్రామంలో అటు పార్టీలో తీవ్ర విషాదానికి గురి కావడం జరిగింది. తన మరణ వార్త తెలుసుకున్న చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం తన భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అతని కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియపరచడం జరగింది. మండల నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# తాగునీటి సరఫరాను మరింతగా మెరుగుపర్చాలి





**బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

**కలెక్టర్ తో కలిసి ఫిల్టర్ బెడ్, వాటర్ ట్యాంకులు పరిశీలన**

నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 5 (నినాదం న్యూస్) : రక్షిత మంచినీటిని అందించి ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించేలా తాగునీటి సరఫరా వ్యవస్థను మరింతగా మెరుగుపర్చాలని బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి బోధన్ పట్టణంలోని వాటర్ ఫిల్టర్ బెడ్, పంప్ హౌస్ తో పాటు వివిధ ప్రాంతాలలో గల మంచినీటి ట్యాంకులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఫిల్టర్ బెడ్ లో నీటిని శుద్ధి చేస్తున్న విధానాన్ని, పంప్ హౌస్ ల పనితీరును, ఎలక్ట్రికల్ ప్యానెల్ బోర్డులు, వాటర్ పైప్ లైన్ తదితర వాటిని తనిఖీ చేశారు. శుద్ధి చేసిన జలాల నాణ్యతను టెస్టింగ్ యంత్రం ద్వారా స్వయంగా తనిఖీ చేశారు. ప్రతిరోజు ఎంత పరిమాణంలో నీటిని శుద్ధి చేస్తున్నారు... పట్టణంలోని అన్ని ప్రాంతాలకు తాగునీరు సరఫరా అవుతోందా అని ఎమ్మెల్యే, కలెక్టర్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా నూతన పంప్ హౌస్ ను, ఆయా ప్రాంతాల్లో ట్యాంకుల నిర్మాణాల కోసం ప్రతిపాదనలు సమర్పించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వాటర్ ట్యాంకులు, పంప్ హౌస్ నిర్మాణాల కోసం ప్రతిపాదించిన స్థలాలను ఎమ్మెల్యే, కలెక్టర్ సందర్శించి, అధికారులకు సూచనలు చేశారు. వర్షాకాలంలో వ్యాధులు ముప్పిరిగొనే అవకాశాలు ఉన్నందున తాగునీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. తాగునీటి సరఫరా తీరును అనునిత్యం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా పైప్ లైన్ లీకేజీలు లేకుండా చూడాలని, శుద్ధి చేసిన తాగునీటి నాణ్యతను పరిశీలించేందుకు ప్రతి రోజు వాటర్ టెస్టింగ్ జరపాలని సూచించారు. వాటర్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయిస్తూ నీటిని క్లోరినేషన్ జరిపించాలని అన్నారు. తాగునీటి విషయంలో నిర్లక్ష్యానికి తావిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట బోధన్ ఆర్డీవో అంబదాస్, రాజేశ్వర్, ఆర్ డబ్ల్యు ఎస్ ఈ ఈ రాకేష్, వివిధ శాఖల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# మునగాల న్యూ ప్రజ్ఞాలో గంజాయి మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు

**తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పై దృష్టి సారించాలి**

**మత్తు పదార్థాలను తరమి కొట్టడంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి**





**మునగాల,ఆగస్టు 5 (నినాదం న్యూస్):** మునగాల మండల కేంద్రంలోని న్యూ ప్రజ్ఞ హైస్కూల్లో జిల్లా పోలీస్ కళాబృందం సోమవారం విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ కళాజాత బృందం డ్రగ్స్, గంజాయి, మత్తుపదార్థాలపై అవగాహన కోసం పిల్లలను తమ తమ పాటలతో వివరిస్తూ... చైతన్యం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ప్రవీణ్ కుమార్, ప్రజ్ఞా హై స్కూల్ కరెస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తిలు మాట్లాడుతూ..మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, డ్రగ్స్, గంజాయి నివారణలో యువత భాగస్వాములు కావాలని,నిషేధిత మతుపదార్థాలను తరమి కొట్టడంలో విద్యార్థిని విద్యార్థులు, యువత భాగస్వామ్యం కావాలని... అలాగే దైర్యంగా మహిళలు,యువతులు ధైర్యంగా ముందుకు వస్తేనే వేధింపుల నుండి బయటపడగలరని అన్నారు.యవత విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్షలను సాధించాలన్నారు. మత్తు పదార్థాలకు మానసిసంగా బానిసలు కావడం ద్వారా అనుకోకుండా నేరాలు చేసే అవకాశం ఉంటుందని, యువత విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాలను తరిమికొట్టడంలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, టోల్ ఫ్రీ నంబర్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, ఈ కార్యక్రమంలోవిద్యార్థినిలు పోకిరీల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వేదింపులకు సంబందించి ఏదైనా చిన్న సంఘటన జరిగిన వెంటనే ఇంట్లో తల్లిదండ్రులకు గానీ, టీచర్స్ కు గానీ తెలియజేయాలని, ఎవరైనా తమ పట్ల చిన్న తప్పు చేసేందుకు ప్రయత్నిస్తున్న ముందుగానే గుర్తించి అలాంటి వారిని దూరంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ శివ, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ,చారి, నాగర్జున మరియు న్యూ ప్రజ్ఞ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# డిండి ఎత్తిపోతల పథక డిపిఆర్‌ను వెంటనే ఆమోదించాలి

**చింతపల్లి, ఆగస్టు 5( నినాదం న్యూస్)** నల్లగొండ జిల్లాలో క్షామ పీడిత, ఫ్లోరైడ్ ప్రాంతాలైన దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
మండల కేంద్రంలో సోమవారం డిండి ఎత్తిపోతల పథకం డి పి ఆర్ ను అమలు చేయాలని, ఈనెల 9న నల్లగొండలో జరుగనున్న జిల్లా సదస్సును విజవంతం చేయాలని కరపత్రం ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వుడుగుండ్ల రాములు, పీఏ పల్లి మండల కార్యదర్శ పెరిక విజయ్ కుమార్, పి .యాదయ్య, ఎండి .సర్దార్, ఏర్పుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఇబ్బందులు లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి

**ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్**



**కేసముద్రం, ఆగస్టు 05 (నినాదం న్యూస్) :** విద్యుత్ శాఖ – రైతు పొలంబాట కేసముద్రం సెక్షన్ తెల్లబండలో విద్యుత్ శాఖ – రైతు పొలంబాట కార్యక్రమాన్ని రైతుల సమక్షంలో నిర్వహించారు. జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ జనగాం నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ హాజరయ్యారు. సుమారుగా 150 మంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యుత్ శాఖ – రైతు పొలం బాట ముఖ్య ఉద్దేశాన్ని ఎమ్మెల్యే వివరిస్తూ.. ప్రమాదాలు జరగకుండా రైతులు జాగ్రత్తలు వహించాలని, స్తంభాలను లేదా కరెంటు వైర్లను తడి చేతులతో ముట్టుకోరాదు అని చెప్పారు. ఏదైనా ట్రాన్స్ఫార్మర్ ఫ్యూజ్ పోతే విద్యుత్ సిబ్బంది కి సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే రైతులకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామని, రైతులు భద్రత సూత్రాలను అలాగే విద్యుత్ పొదుపు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖ పరిధిలో కన్స్ట్రక్షన్ విభాగంలో పూర్తి చేసిన పనులను ప్రారంభిస్తూ ఒక కొత్త ట్రాన్స్ఫార్మర్ నీ ఛార్జ్ చేసారు. కన్స్ట్రక్షన్ పనులలో భాగంగా 23 ట్రాన్స్ఫార్మర్ లు 63 కెవిఏ సామర్థ్యం ఉన్నవి, 900 పోల్స్, అలాగే 160 కెఎం లైన్ పనులు పూర్తి చేశామన్నారు. ముఖ్యంగా, రైతులు తమ మోటార్స్ దగ్గర, తగిన కెపాసిటీ కలిగిన కెపాసిటర్స్ ను వాడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు కెపాసిటర్లను అమర్చుకోవడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమం గురించి రైతు సోదరులు హర్షం వ్యక్తం చేసారు. అలాగే రైతులు తమ యొక్క సమస్యలను అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, పిసిసి సభ్యుడు దస్రు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు, దన్నసరి మాజీ సింగిల్విండో చైర్మన్ బండారు వెంకన్న, ముదిగిరి సాంబయ్య, కుమారస్వామి, జూకంటి కుమారస్వామి, వీరేష్ యాదవ్, వెంకన్న, వసంతారావు, మురళి, బట్టు శ్రీను, అజ్మీర సురేష్, మహేందర్, రాముడు, భీముడు, అధికారులు డిఈ పి. విజయ్, ఏడిఇ శ్రీనివాసులు, ఏడిఈ కన్స్ట్రక్షన్ ఐలయ్య, ఏఈ మైథిలి, ఏ.ఈ రాజు, బోడ శ్రీను ఎల్ ఐ, ఐలేశ్వార్ ఎల్ఎం, లక్ష్మీనారాయణ ఎల్ఎం, విజయ్ ఏఎల్ఎం, కృష్ణ జైఎల్ఎం ,నరేష్ జైఎల్ఎం
అలాగే విద్యుత్ శాఖ సిబ్బంది రైతు సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ సోమవారం ప్రత్యేక పూజలు



**చింతపల్లి, ఆగస్టు 5 ( నినాదం న్యూస్)** శ్రావణ సోమవారం సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న శివాలయాలకు భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాలలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఘనంగా అభిషేక కార్యక్రమాలను నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, మండలంలోని వెంకటేశ్వర్ నగర్ లోని రామలింగేశ్వర స్వామి దేవాలయం, భక్త మార్కండేయ స్వామి ఆలయం శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాల లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు ఆదిత్యని భాస్కర శర్మ, సత్యనారాయణ శర్మ ,మహేంద్ర శర్మ,శ్రీకాంత్ శర్మ , పాండియన్ పంతులు తదితరులు శివాలయాల్లో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో దేవాలయ కమిటీ చైర్మన్ ఊరే .లక్ష్మణ్, సాయిబాబా గుడి చైర్మన్ మంచికంటి. ధనుంజయ, మాజీ ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్ , మాజీ జెడ్పిటిసి కంకణాల. ప్రవీణ వెంకటరెడ్డి, మాల్ ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షుడు వాసా శ్రీనివాస్ , పోల అశోక్ ,తదితరులు పాల్గొనిపలువురు ప్రజలకు ప్రథమ శ్రావణ సోమవారం శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ




**మంథని టౌన్ ఆగస్టు 05 (నినాదం న్యూస్)** ఆదివారం కరీంనగర్లోని రాజశ్రీ కన్వెన్షన్ హాల్లో గౌరునారాయణరెడ్డి స్మారకర్థం ఆర్గనైజర్ గౌరు రాజిరెడ్డి నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మంథని విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచారు.కరాటే శిక్షకులు కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో జపాన్ షిటోరియ కరాటే అకాడమీ విద్యార్థులు సబ్ జూనియర్స్ కట విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు,వెండి,కాంస్య పథకాలు సాధించారు.పథకాలు సాధించిన వారిలో కొండ అశ్విని బాబు బంగారు పతకం,కొండ అశ్వితరాణి వెండి పతకం,గంధం లక్ష్మీప్రసన్న కాంస్యపథకాలుసాధించారు.పథకాలు సాధించిన వారిని కాయ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియుఆర్గనైజర్ గౌరు రాజిరెడ్డి జపాన్ సిటోరియ కరాటే జాతీయ ఉపాధ్యక్షులు కాయ్ రిఫరీకమిషన్ చైర్మన్ పిపాపయ్య,కార్యనిర్వహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య, కాయ్ రాష్ట్ర అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వి నరేందర్,కోశాధికారిసాయికుమార్, ఇన్స్ట్రక్టర్ నాగేల్లి రాకేష్ ,జడగాల శివాని,మెట్టుహాసిని అభినందించారు.

## బుగ్గ దేవాలయంలో అన్నదానం.....



**బెల్లంపల్లి ఆగస్టు 5 (నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ బుగ్గ రాజరాజేశ్వరి స్వామి సన్నిధిలో సోమవారం నుండి శ్రావణ మాస వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయని ఆలయ కమిటీ చైర్మన్ మాసాడి శ్రీదేవి తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు నెల రోజులపాటు ఆలయ ప్రాంగణంలో శ్రావణమాస సందర్భంగా ప్రతిరోజు స్వామి వారికి అభిషేక కార్యక్రమాలను ఆలయ పూజారి,వేద పండితుల ఆశీర్వచనాలతో నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని రకాల సదుపాయాలను సమకూర్చినట్లు తెలిపారు.అదేవిధంగా భక్తుల స్నానాల కోసం కోనేటిని కూడా శుద్ధి పరచామని,అదేవిధంగా అన్నదాన కమిటీ దాతల సహకారంతో ప్రతి సోమవారం భక్తులకు కాలక్షేప మండపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాసిపేట వాస్తవ్యులు చింతల విద్యాసాగర్,కవిత దంపతుల సహకారంతో అన్నదానం నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు.

## వైద్యం వికటించి బాలుడు మృతి

### విచారణ చేపట్టిన ఎస్ఐ మురళీధర్ రాజ్

**కేసముద్రం ఆగస్టు 5 (నినాదం న్యూస్):** వైద్యం వికటించి ఓ బాలుడు మృతి చెందాడు.ఈ సంఘటన మండలంలో సోమవారం నాడు చోటు చేసుకుంది.పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సర్వాపురం తండాకు చెందిన భానోత్ నవీన్ ఆశ్మాని దంపతుల కుమారుడు రాజేష్ 14 రెండు రోజుల క్రితం జ్వరం, కామెర్లతో బాధపడుతున్నాడు.దింతో తండ్రి నవీన్ బాలుడిని బయ్యారం మండలంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తిలుకెల్లాడు.ఆ హాస్పిటల్ లో ఉన్న వైద్యుడు బాలుడిని పరీక్షించి ఇంజక్షన్ వేసి మందులను ఇచ్చాడని తెలిపారు.ఈ క్రమంలో బయ్యారం నుండి కేసముద్రం మండలానికి వస్తున్న క్రమంలో మార్గమధ్యమలో బాలుడు మృతి చెందినట్లు పేర్కొన్నారు.మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు.

# ముల్కనూర్ లోప్రజాకళల పండుగ కరపత్రం ఆవిష్కరణ

### ప్రజాకళల పండుగకు కళాకారులు తరలిరండి

### తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజనర్సు



**భీమదేవరపల్లి ఆగస్టు 05 (నినాదం న్యూస్)** హైదరాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ప్రజాకళల పండుగ కార్యక్రమానికి కళాకారులు తరలిరావాలని తెలంగాణ ప్రజానాట్యమండలి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజనర్సు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లాలోని భీమదేవరపల్లి మండలం ములుకనూరు అమరవీరుల స్తూపం వద్ద ప్రజాకళల పండుగ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజనర్సు మాట్లాడుతూ సాంస్కృతిక రంగ సమస్యల సాధనకోసం, సమగ్రసాంస్కృతిక విధానం కావాలని నిరంతరం కళాకారుల పక్షాన నినదిస్తున్న సంస్థ తెలంగాణ ప్రజా నాట్యమండలి అని అన్నారు. రవీంద్ర భారతిలో నిర్వహిస్తున్న ఉత్సవాలు సాంస్కృతికరంగ సమస్యల సాధనకు, ప్రజాకళలను బతికించడానికి, రానున్న కాలంలో ప్రజల బాధలను కథలుగా, పాటలుగా కొత్త కళరూపాలను రూపకల్పన చేయడానికి, ప్రజాకళ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాకారులం కలుద్దాం - సమగ్రసాంస్కృతిక విధానం కోరుదాం అని పెద్ద ఎత్తున ఉదయం నుండి సాయంత్రం వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కళాకారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యురాలు ప్రణీత, ప్రజా సంఘాల నాయకులు ఆదరి రమేష్, గాజు రాజు, గడల కుమారస్వామి, కొమురయ్య, జూపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి



**మల్లాపూర్, ఆగస్టు 05 (నినాదం న్యూస్) :** ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ మల్లాపూర్ తహశీల్దార్ వీర్ సింగ్ కు మల్లాపూర్ మండల టియుడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. తమకు నివాస స్థలాలు కేటాయించాలని తహశీల్దార్ ని కోరారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే (ఐజేయు) మల్లాపూర్ మండల జర్నలిస్ట్ లు గుగ్గిళ్ళ శేఖర్, సభావత్ మల్లేష్, నిమిషకవి రాజేష్, బద్దం. శ్రీనివాస్ రెడ్డి, సింగిరెడ్డి అశోక్, బద్దం. రాంచందర్, వాసం. మధుకర్ లు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**చింతపల్లి,ఆగస్టు5(నినాదం న్యూస్):** మండలంలోని కుర్మెడ్ గ్రామ పంచాయతి పరిధి లో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో సిడిపిఓ సక్కుభాయి ఆదేశాల మేరకు ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను సూపర్వైజర్ సుగుణ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లి పాల ప్రాముఖ్యత పట్ల గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఏ ఎన్ ఎం.మార్త , అంగన్వాడి ఉపాధ్యాయులు వెంకటమ్మ, దురేశా, హెల్పర్లు మనెమ్మ, ఆశ వర్కర్లు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# సిఐని సన్మానించిన మాలమహానాడు నాయకులు రాజేష్




**బెల్లంపల్లి ఆగస్టు 5 (నినాదం న్యూస్):** రామగుండం సిఐ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ ప్రవీణ్ కుమార్ ను తెలంగాణ మాల మహానాడు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు,దళితరత్న కుంభాల రాజేష్ సోమవారం శాలువాతో సత్కరించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయనకు తనకున్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు.బెల్లంపల్లి రూరల్ సిఐ గా పనిచేసిన సమయంలో ఆయన ప్రజలతో మమేకమై సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకొని నేరాల అదుపునకు ఆయన చేసిన పనితీరును కొనియాడారు.అందుకే ఆయన ఎక్కడ బాధ్యతలు స్వీకరించిన వెళ్లి కలిసి శుభాకాంక్షలు తెలుపుతు గతంలో పనిచేసిన పనితీరును గుర్తు చేసుకుంటామని ఆయన తెలిపారు.ముఖ్యంగా ఆయన క్రీడాకారులకు ఎంతో చేయూతనిచ్చే వారని,అదేవిధంగా ఆయన పనిచేసే పోలీస్ స్టేషన్ ల పరిధిలో ముఖ్యంగా ఎవరైనా హాకీ క్రీడాకారులు ఉంటే ఆయనే స్వయంగా తర్ఫీదును ఇచ్చి తన క్రీడాభిమానాన్ని చాటుకుంటారని అన్నారు.

## స్నేహితుని తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం



**మల్లాపూర్, ఆగస్టు 04 (నినాదం న్యూస్) :** స్నేహితుల దినోత్సవం సందర్భంగా పూర్వ విద్యార్థులు %బూజ% 2006-07 సంవత్సరం కు చెందిన చిన్ననాటి మిత్రుడు పాత దాంరాజ్ పల్లి గ్రామానికి చెందిన మారంపల్లి శ్రీనివాస్ 2013 వ సంవత్సరంలో మరణించాడు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా మారంపల్లి శ్రీనివాస్ చిత్రపటానికి నివాళులు అర్పించి వృద్ధాప్యంలో ఉన్న అతని తల్లిదండ్రులకు 30 వేల రూపాయలు %బూజ% 2006-07 స్నేహితుల అందరి సహకారం తో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో కాటిపెల్లి రాజేందర్, బద్దం హరీష్, పనస స్వామి, పెండం జగదీష్, బండి రాజు పాల్గొన్నారు.

# కోదాడ హుజూర్నగర్‌ను ఆదర్శ యోజకవర్గాలుగా తీర్చిదిద్దుతా...





- చెరువులను సాగర్ నీటితో నంపాలి
- నూతన రోడ్లకి,రోడ్ల వెడల్పుకి రైతులు సహకరించాలి....
- కోదాడ హుజుర్నగర్ నియోజకవర్గాలలో నీటిపారుదల పథకాలు , రోడ్ల నిర్మాణం
- త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలి
- సమావేశంలో మంత్రి ఉత్తమ్

**కోదాడ,ఆగస్టు 5(నినాదం న్యూస్):** కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలను ఆదర్శ నియోజకవర్గలుగా తీర్చిదిద్దుతా అని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ, హుజుర్నగర్ నియోజకవర్గాలకి సంబందించి నీటిపారుదల, ఎలక్ట్రీసిటి, పంచాయతీ రాజ్, రోడ్లు భవనాలు, విద్య,వైద్య ఆరోగ్య శాఖలపై కోదాడ లోని మేళ్లచెర్వు కాశినాథం పంక్షన్ హాల్ నందు నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు .ముందుగా ఇరిగేషన్ శాఖ సిబ్బంది తో మాట్లాడుతూ ఖరీప్ సీజన్ ప్రారంభం అయిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు ఎందుకు పూర్తి చేయలేకపోయారని ఇరిగేషన్ అధికారులపై మంత్రి అగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు త్వరగా పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని మంత్రి అధికారులకు సూచించారు.%చీర్రా% ఎడమ కాల్వ నీరు ద్వారా ముందుగా చెరువులను నింపాలని సూచించారు.అలాగే లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్స్, మోటార్లు దొంగలించకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, దొంగలించిన వారి పై పట్టుకొని చర్యలు తీసుకోవాలని మంత్రి కోదాడ డి ఎస్ పి శ్రీధర్ రెడ్డి కి సూచించారు.తదుపరి పంచాయతీ రాజ్, రోడ్లు భవనాల శాఖ సమీక్ష నిర్వహిస్తు గత రెండు రోజుల క్రితమే కోదాడ హుజుర్నగర్ నియోజకవర్గాలలో 233 కోట్లతో రోడ్లు నిర్మించుటకు అనుమతి వచ్చిందని వాటి త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని,రోడ్ల నాణ్యత తగ్గకుండా నిర్మించాలని, రోడ్లు నిర్మాణం లో అడ్డుగా ఉన్న కరెంట్ పోల్స్, ఆర్.డబ్ల్యూ.ఎస్. పైప్ లైన్స్ ఏమైనా అడ్డుగా ఉంటే సంబంధిత శాఖ వారితో సమన్వయం చేసుకుంటూ సమస్యలు పరిష్కరించాలని మంత్రి అధికారులకు సూచించారు.ఎలక్ట్రీసిటి డిపార్ట్మెంట్ పై సమీక్ష నిర్వహిస్తు రైతులకి ఇబ్బంది లేకుండా నిరంతరం విద్యుత్ ని అందించాలని మంత్రి అధికారులకు సూచించారు. అలాగే నిర్మాణం లో ఉన్న హుజుర్నగర్ లో 4, కోదాడ లో 3 విద్యుత్ ఉప కేంద్రాలను త్వరగా పూర్తి చేసి వ్యవసాయ కనెక్షన్లు ,గృహ జ్యోతి పథకాలకు ఇబ్బంది లేకుండా చూడాలని అలాగే కోదాడ లో 2 కొత్త విద్యుత్ ఉప కేంద్రాలు పరిశీలనలో ఉన్నాయని వాటికి కూడా త్వరలో మొదలు చేస్తామని మంత్రి అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ వారితో మాట్లాడుతూ మునగాల మండలానికి కొత్త అంబులెన్సు ని ఎమ్మెల్యే నిధుల నుండి మంజూరు చేస్తానని తెలిపారు.సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రజలలో చైతన్యం తీసుకొనిరావాలని కోదాడ,హుజుర్నగర్ నియోజకవర్గాలలో వైద్యం విషయంలో ఎక్కడ తగ్గేది లేదని రెండు హాస్పిటల్ కి సి టి స్కాన్ ఎక్విప్ మెంట్ మంజూరు చేయటం జరిగిందని తెలిపారు.ఇంకా ఏమైనా అవసరం ఉంటే తన దృష్టి కి తేవాలని జిల్లా కలెక్టర్, వైద్య అధికారులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్యను బోధించి విద్యార్థుల భవిష్యత్ ని పాఠశాల స్థాయి నుండే నిర్మించుకునే విధంగా చూడాలని విద్య అధికారులకు సూచించారు.ఈ సమావేశం లో ఆర్ అండ్ బి ఈఎన్ సికనకరత్నం, ఇరిగేషన్ ఎస్ ఈ రమేష్ ఓ,ఆర్ డి ఓ లు సూర్య నారాయణ, శ్రీనివాస్ డి ఎస్ పి శ్రీధర్ రెడ్డి, డిఇఓ అశోక్, డిఎంహెచ్వో కోట,చలం తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన స్వచ్ఛదనం-పచ్చదనం



**భీమదేవరపల్లి ఆగస్టు 5 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో 22 గ్రామ పంచాయితీలలో స్వచ్ఛ ధనం–పచ్చదనం కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. సోమవారం జరిగిన కార్యక్రమాలలో స్థానిక నాయకులు, స్వయం సహాయక సంఘాలు, యువజన కమిటీలతో సమావేశం నిర్వహించారు. గృహస్థాయిలో సేకరణ చెత్త వేరు చేయడం వంటి అంశాలపై చర్చించారు. పారిశుద్ధ్యం, తోటల పెంపకం, వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై పాఠశాల విద్యార్థులచే ప్రసంగ, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ఎంపీడీవో వీరేశం ముల్కనూర్ పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్ ప్రధానోపాధ్యాయులు ప్రభావతి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టంపల్లి ఐలయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలుగూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛధనం పచ్చదనంతో పరిశుభ్రం చేయాలి

**షెడ్యూల్ ప్రకారం ప్రతి వార్డులో కార్యక్రమాలు చేపట్టాలి**

**స్వచ్ఛదనం పచ్చదనం పై అవగాహన ర్యాలీని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ రుద్ర రాజు.**



కరీంనగర్, ఆగస్టు 5(నినాదం న్యూస్ ): నేటి నుంచి 9వ తేదీ వరకు జరిగే స్వచ్ఛద నం పచ్చదనం కార్యక్రమంతో కొత్తపల్లి పట్టణాన్ని పరిశుభ్రం చేయాలని కొత్తపల్లి మున్సిపల్ చైర్పర్సన్ రుద్ర రాజు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం స్థానిక సంగం చౌరస్తాలో ప్రారంభించి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్ర రాజు మాట్లాడుతూ, ఆరోగ్యమే మహాభాగ్యంగా ప్రభుత్వం పరిగణించి స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. పరిశుభ్రతకు చిరునామా మహిళలని మహిళలతోనే ప్రతి ఇల్లు శుభ్రపడుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు కొత్తపల్లి పట్టణములో అన్ని వార్డుల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది ,కార్యక్రమాలు చేపట్టి విజయవంతం చేయాలన్నారు. కొత్తపల్లి పట్టణాన్ని సుందరమైన పరిశుభ్రమైన పచ్చని పట్టణంగా తీర్చి దిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ , కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఆర్పీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ల మున్సిపల్ అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టణ ప్రజలు మున్సిపల్ జవాన్లు, మెప్మా ఆర్పీలు, ఆశా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎట్టకేలకు కల్యాణ లక్ష్మి చెక్కులకు లభించిన మోక్షం

**బుధ గురు వారాల్లో ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కుల పంపిణీ**

**లబ్ధిదారులకు తీయని కబురు చెప్పిన తహసిల్దార్ రమేష్ బాబు**



**జమ్మికుంట, ఆగస్టు 5 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణ మండల పరిధిలోని లబ్ధిదారులకు బుధ గురువారాల్లో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడానికి అధికారులు సర్వం సిద్ధం చేసినట్లు జమ్మికుంట తహసిల్దార్ జి రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం తహసిల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా పెండింగ్ లో ఉన్న కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను బుధ వారం గురువారం రోజున ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. సుమారు 191 చెక్కులు అందుబాటులో ఉన్నాయని లబ్ధి దారులందరి కీ చెక్కులను పంపిణీ చేయడానికి సిబ్బంది అన్ని రకాల ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు బుధవారం ఉదయం 11 గంటలకు జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేస్తారని అలాగే మండల పరిధిలోని లబ్ధిదారులకు గురువారం రోజున ఉదయం 11 గంటలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మార్వో రమేష్ బాబు తెలిపారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు అందుబాటులో ఉండి తమకు వచ్చిన చెక్కులను తీసుకోవాలని ఆయన సూచించారు.

### చెక్కుల కొరకు ఆందోళన వ్యక్తం చేసిన లబ్ధిదారులు.

ఎన్నికల కోడ్ తో పాటు రాజకీయ నాయకుల మధ్య విభేదాలతో ఎప్పుడో లబ్ధిదారులకు చెందాల్సిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు ఇన్ని రోజులు రాకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందారు. వివాహాలు జరిగి సంవత్సరాలు గడిచిన లబ్ధిదారులకు రావాల్సిన చెక్కులు అధికారుల నిర్లక్ష్యం నాయకుల మధ్య వార్ తో సామాన్య ప్రజలు బలై పోయారని ఇప్పటికైనా ప్రభుత్వం చెక్కుల పంపిణీ కార్యక్రమం చేయడం సంతోషంగా ఉందని అర్హులైన చేయడం సంతోషంగా ఉందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

## స్పందన అనాధ ఆశ్రమంలో బిజెపి నేత జన్మదిన వేడుకలు.

**నాన్న ఆశీస్సుల తోనే ఈ స్థాయికి ఎదిగాను జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి రాజేష్ ఠాకుర్.**




**జమ్మికుంట, ఆగస్టు 5 (నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి రాజేష్ ఠాకూర్ జన్మదినం సందర్భంగా జమ్మికుంట మునిసిపల్ పరిధి లోని స్పందన అనాధశ్రమంలో పిల్లలతో కలసి పుట్టినరోజు వేడుక జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. సోమవారం తన పుట్టినరోజును పురస్కరించుకొని స్పందన అనాధ ఆశ్రమంలో పిల్లలకు స్వీట్స్ పండ్లు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తాను భారతీయ జనతా పార్టీ లో ఉంటూ ప్రజలకు సేవ చేయడం ప్రజలకోసం పోరాటాలు చేయడం తన తండ్రి సీనియర్ నాయకులు దివంగత రవి ఠాకూర్ అడుగుజాడల్లో నడుస్తూ ప్రస్తుతం పార్టీలో జిల్లా స్థాయిలో ఉండడం తన తండ్రి రవి ఠాగూర్ ఆశీస్సుల తోనే ఈ స్థాయికి చేరడం జరిగిందని ఆయన ఈ కార్యక్రమంలో దొంతుల రాజ్ కుమార్, మోతే స్వామి, తూడి రవిచంద్ర రెడ్డి, ఇటుకల స్వరూప, రాకేష్ ఠాగూర్, తాటి కంటి మల్లేశం, ఇల్లందుల శ్రీనివాస్, కనుమల్ల లక్ష్మి, కొండ్లె సులోచన, ఎండి ఫీర్ మహమ్మద్, పర్లపల్లి సమ్మయ్య, మోతే అర్జున్, ఎండి అఫ్రజ్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు

## మంథనిలో నకిలీ ఫోన్ పేతో నయా మోసం

**మంథని టౌన్ ఆగస్టు 05 (నినాదం న్యూస్)** మంథని పట్టణంలోని ఆన్లైన్ సేవా కేంద్రంలో ఫేక్ ఫోన్ పే తో మోసం చేసి డబ్బులు తీసుకొన్న సంఘటన సోమవారం సంచలనం సృష్టించింది. కాల్వ శ్రీరాంపూర్ మండలం ఉషన్నపల్లి గ్రామానికి చెందిన రాజకుమార్ అనే యువకుడు పట్టణంలోని ఆన్లైన్ కేంద్రంలో ఫేక్ ఫోన్ పే ట్రాన్సాక్షన్ చేయగా అనుమానం వచ్చిన నిర్వాహకుడు పట్టుకొని పోలీసులకు అప్పాజెప్పాడు. ఆదివారం అదే ఆన్లైన్ సెంటర్ లో ట్రాన్సాక్షన్ చేసి డబ్బులు తీసుకున్నాడని ఆన్లైన్ కేంద్రం నిర్వాహకుడు తెలిపాడు.



### పరిసరాల పరిశుభ్రత తో

# వ్యాధులను అరికట్టవచ్చు.

**మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్**




**జమ్మికుంట, ఆగస్టు 5 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30వార్డులలో సోమవారం నిర్వహించినట్లు మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ వార్డులలో పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వార్డులలో దోమలు ప్రబలకుండా నీరు నిల్వ ఉన్న చోట నీరును పారబోసి శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వార్డులలో స్వచ్ఛదనంపై మున్సిపాలిటీ పరిధిలోని 30వార్డులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్,సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, సానిటరీ ఇన్ స్పెక్టర్ సదానందం, మెప్మా ఆర్పీలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

### పత్తి,వరి పొలాలపై రైతులకు

# అవగాహన సదస్సు...




**జమ్మికుంట, ఆగస్టు 5 (నినాదం న్యూస్)ః** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో సోమవారం క్లోరోఫిల్ ఆర్గానిక్స్ కంపెనీ ఆధ్వర్యంలో పత్తి, వరి పొలాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.వరిలో వచ్చే మొగి పురుగు ,అగ్గి తెగులు నివారణకు, వరిలో అధిక పిలికలు రావడానికి వసుధ 1కేజీ ,క్లెన్సర్ 4కేజీ,మొ గి పురుకు గుళికలు వరిలో వచ్చే అగ్గి తెగులు జింక్ ం పురుగు నివారణకు త్రీ, పత్తి పంటకు కావాల్సిన రసం పీల్చే పురుగులకు కాయ తొలుచు పురుగులకు గోల్డ్ లీఫ్, విటమిన్ ఎస్ పి, ప్రొడక్ట్స్ రైతులు వాడుకోవాలని సూచించారు. కంపెనీ యొక్క ప్రొడక్ట్స్ రైతులకు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పత్తి కూరగాయలు పళ్ళతోట లకు కలిగే ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు. క్లోరోఫిల్ ఆర్గానిక్స్ వారి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏరియా మేనేజర్ మహిపాల్ మాట్లాడుతూ మోగి పురుగు ,అగ్గి తెగులు నివారణకు కావలసిన మందులు అందుబాటులో ఉన్నా యని తెలిపారు.భూసారం పెరిగి మొక్కలు ఆరోగ్యవం తంగా ఉండి అధిక దిగుబడులు వస్తాయని పైరు వేపుగా పెరిగి అధిక దిగుబడి వస్తాయని పేర్కొ న్నారు.కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధి దొడ్డే రాజేందర్ మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మూగల పరుశరాములు డీలర్ బైరెడ్డి కిరణ్ రెడ్డి, ( కిరణ్ రెడ్డి అగ్రి ట్రేడర్స్ ) గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట మాజీ సర్పంచ్ మృతి



**మల్యాల ,ఆగస్టు 5 (నినాదం న్యూస్)** మల్యాల మండలం రామన్నపేట మాజీ సర్పంచ్ వకలభరణం శ్రీనివాస్ అనారోగ్యంతో సోమవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందారు. సుదీర్ఘకాలం సర్పంచ్ గా, ఎంపీటీసీగా పనిచేసిన ఆయన చాలా సంవత్సరాల పాటు తెలుగుదేశం పార్టీ మల్యాల మండల శాఖ అధ్యక్షునిగా కొనసాగారు. ఇది ఇలా ఉండగా గత ఏప్రిల్ లో శ్రీనివాస్ కుమారుడు మరణించగా సోమవారం శ్రీనివాస్ మరణించడంతో రామన్నపేట గ్రామంలో తీవ్ర విషాదం నెలకొన్నది. సోమవారం సాయంత్రం జరిగిన శ్రీనివాస్ అంతక్రియలో మల్యాల మాజీ జెడ్పిటిసి కొండపలకల రామ్మోహన్ రావు, పోతారం సింగల్ విండో అధ్యక్షులు అయిల్నేని సాగర్ రావు, రామన్నపేట మాజీ సర్పంచ్ వెల్మ లక్ష్మారెడ్డి, మల్యాల మాజీ వైస్ ఎంపీపీ గడ్డం మల్లారెడ్డి, మండలంలోని వివిధ పార్టీల నాయకులు మ్యాక లక్ష్మణ్, కరబూజ చక్రం గౌడ్, వరుణ్ రావు, ముత్యాల నరసింహారెడ్డి, బెతెల్లి ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొని శ్రీనివాస్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# ఢిల్లీకి బయలుదేరిన బీసీ సంఘం జిల్లా నాయకులు



**కరీంనగర్, ఆగస్టు 5(నినాదం న్యూస్ )** జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారి నాయకత్వంలో ఆగస్టు 6'7 వ తేదీలలో జరిగే చలో ఢిల్లీ కార్యక్రమానికి జిల్లా నుండి బీసీ సంఘం నాయకులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి పెద్ద ఎత్తున ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్, బీసీ మహిళ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వరూప,బీసీ విద్యార్థి సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు మల్యాల సంజీవ్, ఆధ్వర్యంలో జిల్లా నాయకులు చలో ఢిల్లీ కార్యక్రమానికి భారీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా నుంచి భారీగా బీసీ సంఘం, నాయకులు కుల సంఘాల నాయకులు రైలు లో వెళ్లారు. చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్ కల్పించాలని కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని జనగణనలో కులగణన దేశవ్యాప్తంగా చేపట్టాలని, ప్రభుత్వ ఉద్యోగాలలో క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని అనే తదితర ప్రధాన డిమాండ్లతో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు బీసీ ల బతుకులు ఇంకా మార లేదన్నారు.ఈ సారైనా కేంద్రంలో బీసీ ప్రధాన మంత్రి మూడోసారి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ బీసీ ల అభివృద్ధి కి పాటుపడాలని కోరారు.బీసీ సంఘం నాయకులు అనుమస నితిన్, నల్లగోని శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్,కాటా వేణుగోపాల్, నార్ల శ్రీకాంత్, నల్లగోని శ్రీకాంత్,అజయ్, తదితర బీసీ సంఘం నాయకులు ఉన్నారు.

# సీడ్ ప్రాసెస్ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన ఎమ్మెల్యే



**జగిత్యాల, ఆగస్టు 05(నినాదం న్యూస్):** తెలంగాణ సీడ్ ప్రాసెస్ కార్పొరేషన్ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి ని వారి కార్యాలయంలో సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు.జగిత్యాల రూరల్ మండలం లక్ష్మి పూర్ గ్రామంలో సీడ్ ప్రాసెస్ ప్లాంట్ నిర్మాణం చివరి దశకు చేరుకుందిని,పైకప్పు కోసం నిదులు మంజూరు చేయాలని కోరారు.కరీంనగర్ లో సీడ్ ప్రాసెస్ ప్లాంట్ మూతపడిన సందర్భంగా నిరుపయోగంగా ఉన్న యంత్రాలను లక్ష్మి పూర్ ప్లాంట్ కి మార్చాలని కోరగా సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే వెల్లడించారు. సీడ్ ప్రాసెస్ కార్పొరేషన్ ఛైర్మెన్ 9వ తేదీ శుక్రవారం ఉదయం లక్ష్మి పూర్ సీడ్ ప్రాసెస్ ప్లాంట్ ను పరిశీలనకు వస్తారని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్,ఇంజనీర్ నరసింహ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సవాన్ని నింపిన అల్ఫోర్స్ ఎక్సెల్



**కరీంనగర్, ఆగస్టు 5(నినాదం న్యూస్ ):** వినోదబరితమైన కార్యక్రమాలతో చాలా ఆనందం కల్గడమే కాకుండా వివిధ కార్యక్రమాలను చేపట్టడం ద్వారా వస్తున్న ఒత్తిడిని జయించవచ్చని చక్కటి వాతావరణాన్ని ఏర్పాటు చేయవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి స్థానిక ఒక ప్రవేట్ వేడుక మందిరంలో ఆకాశమే హద్దుగా ఎక్సెల్ పేరుతో వైభవంగా నిర్వహించినటువంటి కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు వారు చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూల మాల వేసి సాంప్రదాయ బద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు. నేడు చాలా మంది యువకులు తీవ్ర ఒత్తిడికి గురవడం చాలా విచారక రమని ఆందోళన వ్యక్తం చేశారు. చక్కటి ప్రణాళికలతో కార్యక్రమాలతో రూపొందించి లక్ష్యాలను చేరుకోవాలని చెప్పారు. తల్లిదండ్రులు వారి పిల్లిలకు కావల్సిన వనరులను సమకూర్చి వారిని అగ్రశ్రేణిలో నిలుపేం దుకు ప్రోత్సాహం అందించి సాధించే దిశగా పయనించాలని సూచించా రు. మన దేశం నుండి రాష్ట్ర ప్రతినిధులు అభివృద్ధి ప్రణాళికలను రూపొం దిస్తు విద్యార్థులను ఎల్లపుడు ప్రోత్సహిస్తూ వారికి ఉపాధి అవకాశాలను మెరుగు పరుస్తున్నారని చెప్పారు. వివిధ పనులకు ఆకర్షితులై ఉజ్వల భవితన్ను వృదా చేసుకోవద్దని చెప్పారు. చిన్ననాటి నుండే ఉత్తమంగా వ్యవహరించి సమాజానికి ప్రతీకగా ఉండాలని చెప్పారు.విద్యార్థులు సంచలన విజయాలను నమోదు చేయడం చాలా అభినందనీయమని మొదటి నుండే ఉత్తమంగా వ్యవహరిస్తు చాలా చక్కటి పేరు ప్రఖ్యాతలను స్వంతం చేసుకోవడం వారి వ్యవహారా శైలికి ఒక గొప్ప నిదర్శనమని అభివర్ణించారు. ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో సీట్లు పొందిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ముఖ్యంగా తల్లిదండ్రుల ఆశయాలను ఎప్పటికప్పుడు సాధిస్తు వారి దృష్టిలో అత్యుత్తమ పిల్లలుగా ఖ్యాతి ఘడించి చక్కటి స్థానంలో ఉండాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, అధ్యాపకలు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రజకులకు పనికి తగ్గ వేతనాలు ఇవ్వాలి

**తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్**




**కరీంనగర్, ఆగస్టు 5(నినాదం న్యూస్ ):** రజకుల పొట్టలు కొడుతున్న కాలేజీల హాస్టల్ యజమాన్యాలు జిల్లాలోని కాలేజీలు హాస్టల్లో పనిచేస్తున్న రజకులకు అతి తక్కువ వేతనాలు చెల్లిస్తూ ఏజమాన్యాలు రజకుల పొట్టలు కొడుతున్నారని తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్ అన్నారు సోమవారం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,జిల్లాలోని కాలేజీలు హాస్టల్స్ ఆసుపత్రులలో వృత్తి నిర్వహిస్తున్న రజకులకు పనికి తగ్గ వేతనాలు ఇవ్వకుండా అతి తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారు విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద అతిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలు ఇప్పటికైనా రజకుల కష్టాన్ని గుర్తించి పనికి తగ్గ వేతనాలు ఇవ్వాలని ఆసుపత్రిలో రక్తపు మరకలు మహిళ బట్టలను శుభ్రం చేస్తున్నప్పటికీ వారికి కూడా అదే విధంగా హాస్టల్స్లో కూడా తొక్క వేతనాలు చెల్లిస్తున్నారని రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందని తెలిపారు.ఇప్పటికైనా కాలేజీలు హాస్టల్లో ఆసుపత్రుల్లో యజమాన్యాలు మరి రజకుల కష్టాన్ని గుర్తించి పనికి తగ్గ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా గుర్తి నిర్వహించకుండా బందుకు పిలుపునిస్తామని రజకులు కూడా సంఘటితంగా ఉంటూ భవిష్యత్తులో సంఘంలో ఉన్న నిబంధనలను ఉల్లంఘించకుండా పోరాటాలకు ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పూసాల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి రాచకొండ నరేష్, మునిగంటి అశ్విన్, నేరెళ్ల లక్ష్మణ్, గూడెపు సమ్మయ్య,రాష్ట్ర కార్యదర్శి కాలువ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.